హీర్—రాంజా కథ, లైలా మజ్నూ, శిరీష్ ఫరిహాద్ కథలవలనే అతి ఆకర్షణీయమైన ప్రేమ కథ. అయినా దీన్ని అనార్కలీ కథతో పోల్చడం సముచితంగా వుంటుంది. అనార్కలీ కథ వాస్తవాత్మక మైనదని, ఇప్పటికీ అనార్కలీ సమాధి లాహోర్‌లో ఉందని అంటారు. అలాగే హీర్—రాంజా కథను కూడా చారిత్రక ఆధారం వుందంటారు. పంజాబ్‌లోని జంగ్ అనే ప్రదేశంలో ఇప్పటికీ హీర్ సమాధి వుందంటారు. ప్రతి సంవత్సరం అక్కడ ఉర్సవం కూడా జరుగుతుందట. ఆంధ్రప్రాంతంలో శ్రీ లక్ష్మమ్మ తిరువతమ్మచిన్నమ్మలనుకోల్పినట్లే పంజాబ్‌లో హీర్‌ను దేవతగా కొల్చుకుంటారు.

వారు పంజాబ్‌లో జన్మించారు. అప్పటికే భారతదేశంలో బాబరు అడుగు పెట్టాడు. ఆ రాజకీయ అల్లకల్లోలంలో చరిత్రకారులకు హీర్—రాంజా జన్మ మరణ తారీఖులు రాసే తీరిక లేకపోయి వుంటుంది. మొత్తంమీద చరిత్ర విద్యార్థులకు 'హీర్ నిజంగావాస్తవక్యక్తేనా'? అని సందేహం అనార్కలీ కథనుంచి కలిగి నట్లే కలిగే అవకాశం ఉంది.

జంగ్‌హీర్ జన్మస్థానం ఆ నగరానికి దాదాపు ఎనభై మైళ్ళదూరంలో వున్న ఓ కుగ్రామంలో జన్మించాడు రాంజా.

జంగ్‌లో 'చీనాబ్' నది ప్రవహిస్తూ వుండేది. దాన్ని పంజాబ్‌లో 'రుచా' అని అంటారు. ఈ నదిదాటుకునే మొట్టమొదటి పొగిన హీర్ హృదయం కూటాన్ని తెరచుకొని రాంజా ప్రవేశించాడు.

పంజాబ్‌లో జానపద గేయాల్లో మనకు హీర్ రాంజా కథ వినిపిస్తుంది. సౌహార్యంలో హీర్—రాంజాలోపాటు ఆ నదికి కూడా అమరమైన స్థానం లభించింది.

ఆ నది ఒడ్డున కూర్చుని రాంజా విరాళతో కన్నీటి బొట్లు కార్చాడో, ఎన్ని సార్లు మురళి వాయిస్తూ ఆ మధురగాన వాహినిలో ప్రకృతి దేవతను మంత్రముగ్ధుడో అడిగితే బహుశా అది చెప్పగలదేమో?

హీర్ ప్రేమకు ప్రతీక ఆరాధ్య దేవత రాంజా ప్రేమపూజారి. ఉపాసకుడు ఇద్దరూ పంజాబ్‌లో 'జాట్' అనేకులంలో జన్మించారు. హీర్ జన్మస్థానమైన జంగ్‌కు దాదాపు ఎనభై మైళ్ల దూరంలో జన్మించాడు రాంజా. రాంజా తండ్రి చిన్న తనంలోనే పోయాడు. రాంజాకు ఇంటి విషయాలు పట్టేవి కావు. పనిపాటలు చూసేకి పోయేవాడు కాదు. గంటలకొద్దీ పూట బయట పొలాల్లో కూర్చొని మురళి వాయించుకుంటూ ఈ ప్రపంచాన్నే మర్చిపోయేవాడు. అతని వదినకు అతని ప్రవర్తన బొత్తిగా గిట్టేదికాదు. తమ భర్తలు కష్టపడి సంపాదిస్తుంటే, రాంజా పొలంలో కూర్చొని తినడం చూస్తుంటే వారికి వళ్ళు మండిపోయేది. అన్నం పెడుతూ సూటీ పోటీ మాటలనేవారు.

ఒకనాడు భోజనం పడ్డేసరికి చిన్న వదిన "ఏమయ్యా మరదీ. హీర్‌ను పెళ్లి చేసుకొని రాజకుమారుడిలా ఆలా పనీ పాటాలేకుండా తిరక్కపోతే, కాస్త బ్రతుకు తెరువు గురించి ఆలోచించకూడదూ?" అంటూ ఎద్దేవచేసింది.

వదిన మాటలు రాంజా మనసుకు గట్టిగానే తగిలాయి. అప్పటికే హీర్ సౌందర్యాన్ని గురించి విన్నాడు రాంజా.

వదిన మాటలతో అతనిలో పట్టుదల బయలుదేరింది. ఏమైనా సరే హీర్‌నే తన్ను పెళ్లిచేసుకోవాలనే నిశ్చయానికి వచ్చాడు. ఆలోచే ఇల్లువిడిచి హీర్‌కోసం బయలు దేరాడు.

'రుచా' నదిని చేరాడు. నదిని దాటాలి. అతని దగ్గర డబ్బులేదు. పల్లెకాలు వారు ఎక్కడానికి వీల్లేదన్నాడు. ఏంచేస్తాడు. నది ఒడ్డునవున్న ఓ చెట్టుకింద కూర్చున్నాడు మురళి వాయించుకుంటూ. అది చూసి పల్లెవాసి భార్యకు రాంజామీద జాలి వేసింది. తన్ను బ్రతిమాలి రాంజాను నావలోకి పిల్చింది. ఎలాగోలుపోలా రాంజా నది దాటాడు.

హీర్ తండ్రి ఓ చిన్న జమీందారు. నదికి ఆవలివైపు గ్రామం అతని యజమాన్యంలోనే వుంది. నది ఒడ్డున హీర్ కోసం ఆమె తండ్రి అందమైన ఓ చిన్న కుటీరాన్ని నిర్మించాడు. హీర్ అప్పుడప్పుడు తన స్నేహితురాండ్రతో వచ్చి ఆ కుటీరంలో సరదాగా కాలక్షేపంచేస్తూ వుండేది.

రాంజాను ఆ కుటీరం ఆకర్షించింది. లోపలకు వెళ్ళాడు. అక్కడ ఎవరూలేరు. అక్కడ వున్న మంచంమీద పడుకొని నిండుగా దుప్పటి కప్పుకున్నాడు. ఎవరైనా వెళ్ళకు వడచిన అలసట ఒకవైపూ, ఆకలి బాధ మరోవైపూ అతన్ని బాధిస్తున్నాయి. మంచంమీద పడుకోగానే నిద్ర పట్టేసింది. హీర్ తన స్నేహితురాండ్రతో, వచ్చేటప్పటికి తన పడకమీద ఎవరో పడుకొని వుండడం కన్పిస్తుంది. ఆమెకు తెలుసుకోవాలని బుద్ధి పుడుతుంది. తను కన్యకు. మాతమే మంత్రం వేస్తానని, ఏకాంత అయిన స్త్రీని నమాడనని చెబుతాడు. అప్పుడుసైదా హీర్ తన భార్య అయినా వారిద్దరి మధ్య ఎలాంటి సంపాదిక సంబంధంలేదని, ఆమెను కన్యగానే భావించవద్దనని రాంజాతో చెబుతాడు.

హీర్‌ను రాంజా సమీపిస్తాడు. "ఈమెను స్పృహలోకి తెస్తేచాలను. బ్రతికిందగలదు. కాని ఈ సూర్యకు కూడా ఒక కన్యకామాతమే ఉండాలి. మరెవ్వరూ ఈ దరిచేరుల ఉండకూడదు" అని సైదాతో రాంజా అంటారు.

ఇంట్లో పెళ్లికానిపిల్ల సైదాచెల్లెలు సౌహతి.ఆమెనే హీర్‌దగ్గరవుంచి అందరూ వెళ్ళిపోతారు.

సమయంచూసి రాంజా, ముల్లాదాను రప్పించి సౌహతితో కలుపుకొడు. హీర్‌ను తీసుకుని రాంజా పారిపోతాడు. కాని మార్గమధ్యలోనే వా రిద్దరూ సైదా మనుష్యులకు దొరికిపోతారు. వారు ఆ దేశపు రాజుముందు హాజరుపరుస్తారు. ఆ రాజు హీర్ సైదాకు చెందవలసిన వ్యక్తిగా తీర్పు ఇస్తాడు. అంతకు పూరు తగిలలుపుకోలేరని, ఆ మంటలను ఎవరూఆర్పలేకపోతున్నారని కబురు వస్తుంది.రాజుకు తన తీర్పు న్యాయమన్నమాటంకాదని తోస్తుంది. హీర్‌కు నమస్కరించి రాంజాతో పంపిస్తాడు.

రాంజా హీర్‌ను తన ఇంటికి తీసుకెళ్లకుండా హీర్‌తండ్రి ఇంటికి తీసుకొస్తాడు. హీర్‌తండ్రి వా ళ్లిద్దర్నీ ఆదరించినట్లు నటిస్తాడు. రాంజా హీర్ తండ్రితో చెబుతాడు. "నేను ఇంటికి వెడతాను. పద్మతప్రకారం ఇంటిముంచి పెండ్లికొడుకునై వస్తాను".

హీర్ తండ్రి అందుకు అంగీకరిస్తాడు. రాంజా అక్కడుంచి వెళ్ళిపోతాడు. హీర్‌కు తండ్రి విషం ఇచ్చివి చంపేస్తాడు. పెండ్లి కొడుకై వస్తున్న రాంజా దారిలోనే హీర్ మరణవార్తను వింటాడు. వెంటనే తెలివితప్పి పడిపోతాడు.

ఒక జ్యోతి ఆరిపోయింది. అది విని రెండో జ్యోతికూడా ఆరిపోయింది.

ఇదీక్లుప్తంగా హీర్ రాంజాల కథ. ఇది లైలామజ్నూ లాగే ముస్లిం ప్రేమికుల కథ. వీరి పవిత్రప్రేమ గాథను పంజాబ్ కవులు ఎందరో తమ కవిత్వానికి కథావస్తువుగా చేసుకొన్నారు. పంజాబ్‌లో హీర్ పవిత్రప్రేమ కథను తల్చుకొని, ప్రజలు శ్రద్ధాభక్తులతో 'హీర్‌మాతా' అంటూ మొక్కుతారు రెండు చేతు లెత్తి నమస్కరిస్తూ.

ఇప్పటికీ ఆ ప్రాంతపువాసులగీతాల్లో ఈ పవిత్ర ప్రేమ గాథను మనం వినగలం. కవులు ఆగాథను పాడికొనియేగుణ పుట్టలేదు. ఇంకా రచనలు వస్తూనే ఉన్నాయి. ఈ గాథను ఆధారంగా తీసుకొని ఈ కవితా ప్రధానం హీర్ రాంజాల ప్రేమను కథావాదానిచుట్టుగా నవీనవాహనతో పోటీపడుతుందా అని, అనిపిస్తుంది.

పంజాబ్‌లోని ప్రతివ్యక్తి దృష్టితో రాంజా ఒక ఆదర్శప్రియుడు. ఆదర్శ మూర్తి అయిన భర్త. హీర్ ఆదర్శప్రియురాలే కాకుండా భార్యకూడా. వారిద్దరికీ వివాహం కాకపోయినా, పంజాబ్‌లో వారి ద్దర్నీ ఆదర్శదంపతులుగానే జ్ఞాపకం చేసుకుంటారు.

ప్రజభాషలోని ప్రతిపేజీ కృష్ణ మయం అయినట్లే, పంజాబ్ దేశంలోని ప్రతిహృదయం హీర్‌మయం. వారి హృదయాల్లో హీర్ నిత్యనూతనస్థానాన్ని పొందుతూనే ఉంటారు.

పంజాబ్‌లో అర్థం చేసుకుంటేనే ఈ కథలోని ఆదర్శం అర్థంవుతుంది. పంజాబ్ సంస్కృతి తెలుసుకోవాలని ఈ కథ ప్రేమికులకు జాతీయత లోతులు అంటవు. పంజాబ్ ప్రజలకు మర్యాదలు, వారి సంస్కారం పుట్టిన నాటి నాళ వారు ఆత్మగుణ అనుభవాలు అంటవు.

ఇప్పుడు ఇప్పుడు రచించబడు తున్నవి గురించి అన్న మాటలు! వారు చెబుతున్నారు.

శకుంతలను దుష్యంతుడు గుర్తుపట్టి లేకపోవడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. వెనుకటి రాజులు రాణివాసంలో నివసిస్తూ అలాగే ప్రవర్తించేవారు. రాజులు ఇలాగే ప్రవర్తించేవారు. ఇక లౌకికమైన దేవాన్ని ఆరాధిస్తేయంగా భావిస్తారు. ఇక లౌకికమైన సంస్కృత వాఙ్మయ శాఖను రచించినవారు మహర్షులు. ఆ తరువాత రాజకవులు సుప్రసిద్ధులు. వేళ్ళ సంతోషకర్త భట్టనారాయణుడు, నాగానందకర్త హర్షవర్ధనుడు, రాఘవపాండవీయ కర్త భోజ డిత్యాదులు. రాజకవులలో ప్రసిద్ధులు. తెలుగు భాషలోనూ రాజకవులు పెక్కు నాటక కావ్యాలు సంస్కృతాంధ్ర కావ్యాలు వ్రాసి కొన్నారు. ఇతరుల్లాలుండి జాతీయత మరాంచారు. పరిత్రకందిన ముమ్మెడివారి రాజకవి కవిరాజ త్రిపురారి పద్మిలోడుడు. ఇందు నన్నయకంటె ముందువాడని ప్రతీతి.

అలు భారతమును రాజరాజనరేంద్రుడే వ్రాసి నన్నయభట్టుకు పెట్టినవు. పావము కూడా కలదు. ఏది యేమైనప్పటికీ ఈ ప్రభువు కృతిభర్తయు, కృతికర్తయు కాలేదు. కేవలము ప్రోత్సాహకుడు మాత్రమే. దేశకాలానికు క్షత్రియకవుల వలన, శైవకవులవలను నాంది జరిగిన దన్న యెడ కెట్టి విప్రతిపత్తి వుండబోదు. నన్నెచోడ మాళికి కావ్యకర్త యుయ్యేనాని కావ్యభర్త కాలేదు. ఈ కోటిలో పెక్కురు కేవలము కవులైరి. మరికొందరు కేవలము కృతిభర్తలైరి.

రచన
కొండవీటి వెంకటకవి

ప్రబంధయుగమునకు శ్రీకారము చుట్టిన సహితీ సమరాంగణ సార్వభౌముడగు శ్రీ శ్రీకృష్ణదేవరాయలు పెక్కు కావ్యముల వ్రాయించి కృతిపతియై తాను పెక్కు సంస్కృతాంధ్ర కావ్యముల వ్రాసి మహాకవియై జయభేరిపోటాటు దేశ సాహసులందు తెలుగు తెప్పని సాహిత్య విజయభేరిని పైతను మ్రోగించెను. రాజ కవులలో ఇతడొక్కడే కృతికర్త, కృతిభర్త.

తంజావూరు ప్రభువులలో మగాడవ వాడై సర్వకళల పోషించుటలో ముమ్మొదటు వాడైన రఘునాథరాయలు సాహిత్యములోని వివిధ ప్రక్రియలను సాధించి మెరుగుపరచడమేకాక నృత్త—నృత్య విభాగములతో గూడిన నాటక విధానమును పునఃప్రతిష్ఠ గావింపజేసి నాటకాలను నిర్మింపజేసి తాను వైష్ణవుడై నట రాజును సేవించి ధన్యుడై ఆంధ్ర భూతలమును ధన్యము గావించెను.

ఆ శ్రీకృష్ణదేవరాయలు, రఘునాథ రాయలిరువురు ఏకాత్మతో — ఏక శరీర మాతో ప్రభవించినవారే మా సామలపాటి బుచ్చిరాయుడుగారు. తరిపండ్రులు పెట్టినపేరు బుచ్చిరాయుడు, రికార్డులో కెక్కిన పేరు బుచ్చిరాయుడు. సర్వజన సామాన్యముగా వాడబడు పేరు నాయుడమ్మ. కనుక ఏకావతారా లయిన రాయ డను నది తాత గారి పేరు. పెద్దలే శుభసమయమున ఈ నామకరణ మొనర్చిరో ఆ పేరు సార్థకమునా రాయలవలె నవరాయలవలె ఈ అభినవరాయలు తెలుగు వెలుగులకుగా నిలువెల్ల రంగరించి విద్వత్కవి సార్వ భౌములకు, గేయకవితా విశారదులకు ప్రాణ మిత్రుడుగా వన్నెపాసులు గాంచెను.

తెలుగు పామెకులు

ఆ బాల్య మిత్రుడు, గురుతుల్యుడు చింతలపూడి శేషగిరిరావుగారి 1930—3 పూర్వమే ఆకాశవాణి ఆకస్మికతో తెలుగు పామెకుల నెల్ల పేరుపెంచేశేసి, పోషించి నవనాదరించి యా కావ్యమును తన తండ్రిగారు ఆంకితీడుగారికి అంకితమిచ్చించి తండ్రి రుణమును తొలగొల్ల తీర్చుకొన్నారు. తరిపండ్రులకు మించిన దైవమునకేరని ఏకి విశ్వాసము. తాను రచించిన పూలగుత్తులను జనని జనకులకు కృతివిచ్చి మాతృఋణమును, పితృఋణ మును తీర్చుకొన్నారు.

'మాంచాల'

ఏటుకూరి వేంకట నరసయ్యగారు కొల్లాపురులోనున్నపుడు క్షేత్ర లక్ష్మిని రచించి భారతిదేవి రంగనార్ల ఆతిథ్యుల నందిరి. ఆ క్షేత్రలక్ష్మిని దర్శించిన మన నాయుడుగారు లోలోన మురిసిపోయి ఆ బాల కవిని దర్శించి ప్రోత్సహించి వారికి పీఠికను వ్రధానము, దాక్షిణాత్యుల చరిత్రము మన పలనాటి చరిత్రముపై మక్కువగలుగునట్లు తెనిగిల్లు గట్టుకొని హృదయించి ప్రోత్సహించిరి. చేవోడు వావోడుగానుండిరి. కొల్లూరునుండి వారిని తన గ్రామమైన నిడుబ్రోలునకు రప్పించుకొని యింటిప్రక్కన నుంచుకొని మొదటిగా "మగువ మాంచాల"ను వ్రాయించిరి.

నాయుడుగారి సహధర్మచారిణి, యగు వేంకటు సుబ్బమ్మగారు వ్యాధిగ్రస్తురాలై యున్న సమయములోనే మగువ మాంచాల కావ్యము ప్రారంభింపబడెను. అంతలో వేంకటు సుబ్బమ్మగారు క్రమక్రమంగా తేరుకొన్నారు. మగువ మాంచాల క్రమక్రమంగా సర్వాంగ సుందరంగా సంపూర్ణమందింది. ఈ పుణ్య దంపతుల సమీక్షించి పూజించి కవీశ్వరు లా కావ్యమును వేంకటు సుబ్బమ్మగారికి అంకితం చేశారు. నాయుడుగారు తనిరి. శరీర మొసగిన తండ్రికి మొదటిపృతి అంకితము కాగా శరీరమును పోషించి భర్త కష్ట సుఖములు తనవిగా భావించే భార్యకే 'మగువ మాంచాల' అంకితమైంది. ఆ తరువాతనే తాను కావ్యములనందగా ఆరంభించినారు. ఇది వారి చరిత్ర ప్రారంభమున గమనింపదగిన ముఖ్యవిషయము.

'కర్ణా'

ఆచార్య రంగనాగారి కార్మిక కర్ణకోద్యమాల మన ఆంధ్రదేశమంతటా మ్రుంగెత్తాయి. ఆనాడు నేను 'కర్ణా' అనే శతకాన్ని వ్రాస్తే వారెంతో ప్రోత్సహించి పీఠిక వ్రాశారు.

దేశమంతటా కైతుయాత్రలు సాగించారు. "ఆగునా జీవాలు సాగునా ప్రాణాలు" అనేగేయం గిగుబుకొట్టింది. ఆ మహా ప్రస్థానానికి మూలాధారం మన నాయుడుగారు. అప్పుడే జాతీయకవి యుద్ధపల్లి దేవయ్యగారు కార్మిక అనే కావ్యాన్ని వ్రాశారు. ఆ రచనకు ఉత్సాహం గల్పించి తాను కృతిస్వీకారానికి కొనరాజ నాగయ్యగారి ప్రోద్బలంతో అంగీకరించారు. ఇది తొలగణ సంవత్సర వసంతంలో అనగా 1944 లో జరిగింది. ప్రథమ కావ్యస్వీకృతి వసంతోత్సవంలో జరిగిందన్నమాట.

వినుకొండ తాలూకా గోకవకొండ వాస్తవ్యులకు జి. జోసెఫ్‌గారు ఆచార్య రంగా జీవితమును సద్యకావ్యంగా మలచుచున్న కాలంలో నాయుడుగారు ఆ కవిని సమాదరించారు. వారిని పిమ్మట కావ్యాన్ని అంకితంచేసికొని బహుళ సమ్మానాలు గావించారు.

మాయాభిక్షువు

కవివాజ శ్రీ త్రిపురనేని రామస్వామి గారితో పరిచయభాగ్యము, వారి కుమారుడగు శ్రీ గోపీచందుగారితో సన్నిహిత సంబంధమునగల శ్రీ నాయుడుగారు నూతన శ్రమగ్రంథమగా కమనీయమగు ప్రవర్తన కలవారై ఆ ఉద్యమానికి సర్వవిధాల తోడ్పడేవారు. ఆ కోవలోని కావ్యమగు మాయాభిక్షువును శ్రీ పండిత కొత్త సత్యనారాయణ చౌదరిగారు కృతిసీయుగా స్వీకరించారు.

అమరుకమునే శృంగార ముక్తకకావ్యాన్ని సంస్కృతమునుండి తమతమ భాషలలోకి యెందరెందరో అనువదించారు. అట్లాగే మనం తెలుగులోకి వచ్చాయి. కాని మూలమును జాగ్రత్తగా పరిశీలించిన శ్రీ నాయుడుగారు తనిని వెందక తమ కావ్యులగు శంకరప్రసాదు గారిచే అనువాదమును గావింపజేసి కృతి స్వీకారము గావించారు. ఇది అనువాద కావ్యము.

ఆతరువాత సంపుటసంస్కర్తలూ, సర్వత్యాగులగు ముమ్మూర్తులు నాయుడుగారి హృదయఫలకాన్ని ఆబాల్యము ఆకట్టుకొన్నారు. వారే బుద్ధ, వేమ, గాంధీల— ఆ ముప్పురి సిద్ధాంత, వైరాగ్య, త్యాగ నిష్ఠలు వారికి సమాదర శీయాలు. అందుకని సాధేత ఆపై ముప్పురి నామముల మకుటంగా పెట్టించి మూడు శతకాలు వ్రాయించారు.

విద్యార్థియైనవాడు ఏ ఒకరిద్దరు గురువులవద్దనో మూడు నాలుగు సంవత్సరాలు మాత్రమే విద్య నభ్యసించుట మనం చూస్తున్నాము. ఆయనకు వదు నెనిమిది సంవత్సరాలు వచ్చినప్పటినుండి ఈ ఆరువదివాళ్ళో సంవత్సరంలో కన్నుమూసేవరకు పండితులతో, కవులతో గోష్ఠి చేయని రోజేలేదు. దూరప్రయాణాలు చేయవలసి వస్తే ఏకవిగారినో వెంట పెట్టుకొని వెళ్లేవారు. నిత్యమూ వారితో సాహిత్యసమాలోచనము సాగించేవారు. అందువలన నాయుడుగారు దాదాపు నలభై ఆరు సంవత్సరాలు చదువుకొన్న విద్యార్థి.

నాయుడుగారి ఆత్మతత్త్వం

ఇట్లు బహుకాల నిష్ఠయుక్తమనంవల్ల తనలో నిగూఢముగానున్న భావాల్ని ప్రజల ముందుంచాలని రచన సాగించారు. ఆ రచనకు "పూలగుత్తుల"నే నామకరణం చేసి తెలుగుతల్లిని, తెలుగు కవులను సమర్పన గావించారు. మానవుడు సహజంగా ముందుగా గేయాన్ని ఆలాపించి ఆపిదట కుదురుకొని లాక్షణికంగా పద్యంగా వ్రాస్తారను సత్యాన్ని గుర్తించియేమో ముందుగా గేయసంపుటాన్ని కూర్చి ఆ బాటనే నడుస్తున్నానని తెల్పుదానికై బాటసారి అనే మకుటాన్ని స్వీకరించి వేమన ఆడుగుజాడలతో, చదవచేవారవడం చేత ఆటవెలదులతో రచన సాగించారు. పద్యం—గేయం కాకుండా గేయం—పద్యం అను మూలసూత్రాన్ని నెల్లడించారు. నాయుడుగారి ఆత్మతత్త్వమంతా దీనిలో ప్రతిబింబిస్తుంది.

దేశంలో నలుమూలలవుండే విద్వత్కవిశేఖరులందరూ నాయుడుగారి షష్టిపూర్తి మహోత్సవంకోసం యెదురు చూచారు. బాల్యస్నేహితులంతా అహా

(మిగతా 8 వ పేజీలో)

సాహితీ పోషకుడు బుచ్చినాయుడు

తాదాబలం - చంద్రబలం

28-6-70 మొదలు 4-7-70 వరకు

శని— మేషంలో, రవి, కుజ, బుధులు మిథునంలో, శుక్రుడు కర్కాటకంలో, కేతువు సింహంలో, వక్రి గురువు తులలో, రాహువు కుంభంలో, చంద్రుడు మేష, వృషభ, మిథున, కర్కాటక రాసులలో.

ఈ వారము వేరుశనగవప్పు, నూనెధరలు నిలచి ఉంటవి.

మేషం

అశ్వని, భరణి, కృత్తిక 1పా.

ఈ వారము గురు, శుక్ర, రవి, కుజ, రాహువులు అనుకూలురు వృత్తి ఉద్యోగాల్లో బాధ్యతలున్నా, ఎలుకుబడి పోకార్యసాధనచేస్తారు. హోదా, అధికారాలు అనులలోకి వస్తుంది కొందరు అడ్డు తగిలినా, మీ శక్తి సామర్థ్యాలతో వచ్చిన ఆటంకాలను తొలగించుకొని ధనార్జనానికి లోటుపాటుకాంకా నిర్వహించుకోగలరు. భాగ్యస్థానస్థితాన్నులు సమకూర్చుకొంటారు. నూతన వ్యాపారాభివృద్ధి. ధనాదాయం బాగానే ఉంటుంది భాగస్వాములతో చేరి చేసే వ్యాపారాల్లో సహకారాలు, ఆదాయాలు బాగుంటవి ఎదురుచూచినదానికన్నా ఎక్కువ లాభం సమకూరించుకొంటారు. వ్యవహారాల్లో జయాలు అభిస్తాయి శుభకార్య సందర్భంలో విందువినోదాలు అనుభవిస్తారు స్పెక్యులేషన్ లాభిస్తుంది.

వృషభం

కృత్తిక 2, 3, 4, పా, రోహిణి, మృగశిర 1, 2 పా)

ఈవారము బుధ, శుక్రులు అనుకూలురు అరుకూలమైన వారము మామూలు కాలక్షేపానికి లోటు ఏమీ ఉండదు. వృత్తి ఉద్యోగాల్లో గౌరవం, ఆదాయం, పలుకుబడి బాగానే ఉంటుంది. కాని, ఖర్చు అధికం కావడంవల్ల మనకాస్థితి తక్కువగా ఉంటుంది. పైకమాడ దానికి బాగానే ఉంటుంది. పొంగులకు, అట్టహాసాలకు తోపుండదు. సమస్యలుకూడా ఎక్కువ. అవుతూవుంటవి. బంధువర్గంలో దగ్గరవారినుండి. ఆశాంతికరమైన వాత్సల్యం ఉండదని. ఆనందర్యంతో మీరు ఏమీ చేయలేకపోయినామనే బాధ ఉంటుంది. వృత్తి వ్యాపారాల మీద లోగడ పెట్టిన పెట్టుబడి డబ్బుకు తగిన ప్రయోజనం అంతగా కనుపించదు స్పెక్యులేషన్ సామాన్యం.

మిథునం

మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఈ వారము గురు, శుక్ర, శని, కేతువులు అనుకూలురు. గతవారంకన్నా కొంత అనుకూలంగా ఉంటుంది వృత్తి వ్యాపారాలకు సంబంధించిన సమస్యలు, పరిష్కారకార్యాలు కొంత వరకు కనుపడుతవి అనుకున్నప్పటికీ, మీరు కొంత వరకు జాగ్రత్తగా వ్యవహరించుకొనడం మంచిది. మీమంచితనాన్ని సాధనంగా తీసుకొని కొందరు మిమ్మల్ను మోసంచేయడానికి యత్నిస్తారు. కుటుంబంలో భర్యలు బాగా పెరిగి మధ్యమధ్య కొంత అశాంతి, చికాకుగా ఉంటూఉంటుంది అనుకున్నప్పటికీ, డైనాను గూరంవల్ల సమయానికి ఏదోవిధంగా డబ్బు సర్దుబాటై మీముఖ్య సమస్యలు తప్పి నెరవేరగలవు లాభపాటి ప్రయాణాలు చేస్తారు ప్రయాణాలలో జాగ్రత్త అవసరం. భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాల్లో మంచిగా ఉంటే బాగా లాభిస్తుంది. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

కర్కాటకం

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ఈ వారము శుక్రుడు మాత్రం అనుకూలుడు. ఏవైపుచూచినా సమస్యలు కాకుమూలవలే కమ్ముకొని వస్తుంటవి కుటుంబంలో వచ్చే వాడే ఖర్చులకు అంతు వుండదు. వీటిని సర్దుబాటుచేసుకొంటూ జండీ లాగ వలసిన మీకు రవంతైనా సహాయంచేసేవారు ఒక్కరూకనపడరు జ్ఞాతులు,బంధువులు మొదలైన వారితో చిరిపిరిదాపులువచ్చే సూచనలు ఉన్నవి. మీరు జాగ్రత్తగా ఉండవలసిన స్థితిలోమాత్రం ఉంటే కొంచెం నోర్పుతో జాగ్రత్తగా వ్యవహరిస్తే కాలము మూటలిలువ పోగొట్టుకొనకండి. వృత్తి వ్యాపారాలు అంత సుముఖంగా నడవవు. మాంద్యస్థితి అలుముకొంటుంది. ఋణాలుమాత్రం తప్పక చేయవలసి వస్తుంది. స్పెక్యులేషన్ లాభించదు.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈవారము రవి, బుధ, శుక్ర, కుజులు అనుకూలురు. వృత్తి వ్యాపారాల్లో ఈ వారం కొన్ని కొత్తదారులు త్రొక్కగలరు. ఇందుకు అవసరమైన డబ్బుసమకూరుతుంది. మనుష్య సహాయం అట్టి దొరుకుతవి మీరు కార్యనిర్వహణ విషయంలో పట్టుదల చూపవలసి ఉంటుంది. ఆ పట్టుదలకు తగిన ఆలోచన సమర్థతకూడా చూపవలసిఉంటుంది. ఉద్దేశాలూ, తొందరలూ ఎంతమాత్రం కూడదు. కొన్ని సుఖాలు వదలుకొనడం తప్పనిసరి అవుతుంది. వివాదాలకు వ్యవహారాలకుమాత్రం దూరంగా ఉండడం మంచిది. మధ్యవర్తి పరిష్కారాలకు తలదూర్చకండి. అపవిందలపాలుగావలసి వస్తుంది ఓర్పుతో అన్నిపనులు నిర్వహించుకొంటూ పోవాలి. అవకాశాలు బాగా కనపడుతున్నా సమయంకోసం వేచివుండి వీలు దొరికినప్పుడు ప్రతాపం చూపించాలి. స్పెక్యులేషన్ సామాన్యం

కన్య

(ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.)

శనిచారకు గురు, రవి, బుధ, శుక్ర, రాహువులు రాజకీయ వ్యవహార రంగాల్లో విజయవంతంగానే ఉంటుంది అలాగే కొన్ని సమస్యల తీరుతూ వుంటే కొత్త సమస్యలు తలెత్తుతూ వుంటవి అపకీరవర్గము మీ తరపు బాధపడటంగా సహాయాలు చేస్తుంది. ఇతరుల చేతి నుండి రావలసినపైకం సమయానికంది అవసరములు గడచిపోతూవుంటవి. విన్నవిటినిబాగా మీమీద దండయాత్ర సాగించిన విరోధులు ఈ సమయానికి మీ పాదాక్రాంతమౌతారు. అంతమాత్రంచేత మీరు నిర్లక్ష్యంగా ఉండొద్దు ఆ శత్రువులు మీకు అపకారం చేయడానికి అవకాశంకోసం ఎదురుచూస్తూ ఉంటారు వృత్తి, ఉద్యోగాలు సాఫీగా సాగిపోతూవుంటవి. శ్రమతోకూడిన ప్రయాణాలుంటవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

తుల

చిత్త 3, 4పా స్వాతి,విశాఖ 1,2,3పా.)

ఈ వారం కేతువుమాత్రం అనుకూలం. వారం డబ్బుబ్బరిందులు, కొంచెం ఎక్కువగానే ఉంటవి. ప్రతినిమిషం డబ్బునకు సంబంధించిన సమస్యలు ఎదురవుతూవుంటవి.

(మిగతా 8 వ పేజీలో)



కేవలం 5 పైసలతో మీ కుటుంబాన్ని పరిమితం చేసుకునే శక్తిని మీరు పొందవచ్చు!

కుటుంబ నియంత్రణకోసం మేలిరకం రబ్బరు తొడుగు 15 పైసలకు 3

ప్రభుత్వ సర్టిఫికెట్ ద్వారా తక్కువ ధర

కాన్పుకీ కాన్పుకీ మధ్య తగినంత ఎడం వుండేటట్టు చేసేందుకు

అవును. విడ్డలు యాదృచ్ఛికంగా కాక కోరుకున్నప్పుడు మాత్రమే పుట్టేటట్టు చేసుకోవచ్చు. మీకు కోరుకున్నప్పుడు మాత్రమే మీకు విడ్డ పుట్టేటట్టు చేయగల శక్తిని మీకు నిరోధ్ ఇస్తుంది.

మాతా శిశువుల ఆరోగ్యం కోసం

విడ్డ సక్రమంగా పెరగాలంటే విడ్డను మొదటి మూడు, నాలుగు సంవత్సరాల్లోనూ ప్రత్యేక జాగ్రత్తతో పెంచాలని డాక్టర్లు చెబుతున్నారు. అంతేకాక, శిశువు ప్రసవించిన తర్వాత తల్లి పక్కనుగా కోలుకుని తిరిగి ఆరోగ్యం పొందేందుకు కొంతకాలం పట్టుతుంది నిరోధ్‌ను వుపయోగించడం ద్వారా మీరు సులభంగా మీ తర్వాత విడ్డ పుట్టటాన్ని వాయిదా వేసుకోవచ్చు.

నిరోధ్ (కండోమ్) అన్నది సంతాన నిరోధం కోసం పురుషులు వుపయోగించేందుకు మేలు రకం రబ్బరుతో తయారు చేసిన ఒక సాధనం. ఈ రబ్బరు తొడుగును వుపయోగించడం చాల సులభం. సురక్షితం కూడా. వుపయోగించే వారి ఆరోగ్యానికి దానివల్ల ఏవిధంగానూ ప్రమాదం వుండదు. అందుచేతనే నిరోధ్‌ను ప్రపంచమంతటా వుపయోగిస్తున్నారు. నిరోధ్ అన్ని చోట్లా అభిస్తుంది:

కిరాణాదుకాణాలు, స్టోర్లు, మందులషాపులు, జనరల్ మర్చెంట్లు, కిట్టీ కొట్లు మొదలైన చోటులన్నిటిలోనూ నిరోధ్‌ను విక్రయిస్తారు.

MRD 70/16